18వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
బుధవారం 4 డిసెంబర్ 2024 పేజీలు 8





నేడు డీవీఆర్ హాస్పిటల్ చైర్మన్‌గా

# వేపూరి నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం

- ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఘనంగా ఏర్పాట్లు
- యారగొర్ల మౌనిక, పసుపులేటి వర కుమార్, ఎంఏ.అలీమ్ సభ్యులుగా ప్రమాణ స్వీకారం
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు కృతజ్ఞతలు తెలిపిన కమిటీ సభ్యులు
- కూటమి శ్రేణులు, ప్రజలందరూ హాజరు అవ్వాలని పిలుపు

వివరాలు 8లో

# కరెంటు బిల్లుల మోత మొదలైంది

ప్రజలపై పెను భారం పెరిగింది

వివరాలు 4లో...

సంక్రాంతి తర్వాత

# జన్మభూమి

సిద్ధంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** జనవరిలో సంక్రాంతి తర్వాత ప్రభుత్వం జన్మభూమి నిర్వహించనున్నదని అందుకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసంలో వచ్చే అర్జీలకు సంబంధించిన సమస్యలు కరెక్ట్‌గా క్లాసిఫికేషన్ జరగాలని, సరైన ఎండార్స్మెంట్‌తో పరిష్కరించాలని,

వివరాలు 2లో









## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**రెడ్డిగూడెం, డిసెంబర్ 3, మేజర్ న్యూస్:** రెడ్డిగూడెం మండలం ఎంపీపీ మెయిన్ స్కూల్ ఆవరణంలో మండల భవిత కేంద్రం ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం దర్మశిల, ఎంపీపీ మెయిన్ స్కూల్ హెచ్ఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యమునికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి హై స్కూల్ హెచ్ఎం ధర్మశీల మాట్లాడుతూ దిన్యాంగులైన చిన్నారులకు ఉన్న అవకాశాల గురించి భవిత కేంద్రంలో జరుగుతూన్న కార్యక్రమాలు గురించి తల్లిదండ్రులకు వివరించి చెప్పారు. ఈ కార్యక్రమం ఎంపీపీ స్కూల్ హెచ్ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలంలో భవిత కేంద్రం గురించి తల్లిదండ్రులకు తెలియ చేశారు, భవిత సెంటర్ కు తమ పిల్లలను పింపిచలని వారు చదువు దానితో పాటు పిల్లలకు డాక్టర్ ఫీజియోదేరపి కార్యక్రమాలు కూడా ఉంటాయని (భవిత కేంద్రంలో) జరిగే ఫిజియోథెరపి సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు తెలియచేశారు. ఫిజియోథెరు డాక్టర్ ఎం.శ్రీనివాస రావు మాట్లాడుతూ ఫిజియోథెరపి చేయడం వల్ల చిన్నపిల్లలకు వారిలో జరుగుతున్న మార్పులను గుర్తించాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఐ డి ఎస్ యస్ , సుబ్బారావు ఐ.ఇ.ర్ పి, ఎస్ కె,జన్ బి ఐ.ఇ.ర్ పి 2ఎస్తేర్ రాణి తదితరులు పాల్గొన్నారు.

## ఎందుకీ నిర్లక్ష్యం? ఎందుకీ అలసత్వం?

### ప్రభుత్వం మారలేదా? లేక మారిందని అధికారులు భావించడం లేదా?





**జి.కొండూరు. మేజర్ న్యూస్ :** మైలవరం నియోజకవర్గం సహా, జిల్లా వ్యాప్తంగా చాలాచోట్ల ప్రభుత్వం మారి నూతన ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అయినప్పటికీ పిడిఎస్ రేషన్ సరుకులు సరఫరా చేసే వ్యాన్లు మీద గత ప్రభుత్వ ముద్రను, రంగులు, గత సీఎం ఫోటోలు గాని మార్చకుండా ఇంకా తిప్పడం దేనికి సంకేతమని టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు పజ్జూరు రవికుమార్, కార్యదర్శి లంకా రామకృష్ణ, టీడీపీ నాయకులు వుయ్యూరు నరసింహారావు, ధనేకుల బుల్లిబాబు, గుడిపూడి శివశంకర్, ఆర్.ఆర్.సూరి బాబు ప్రశ్నించారు. జి.కొండూరులో వారు మంగళవారం రాత్రి మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా కూటమి ప్రభుత్వం యొక్క ఫోటోలను ముద్రించకపోవడం, పాత ఫోటోలనే కంటిన్యూ చేయడం వల్ల ఆయా వ్యాన్లు ఆపరేటర్లు గ్రామాల్లో వీధుల వెంట తిప్పడం వలన, ఓట్లు వేసి ప్రజాస్వామ్యబద్ధంగా చంద్రబాబు సారథ్యం ప్రభుత్వం లో ఉన్నామా లేదా అనే భావన ప్రజలకు అయోమయ సంకట స్థితి ఏర్పడిందన్నారు. దీనికి సరైనటువంటి చర్యలు తీసుకోకపోతే గ్రామాల్లో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఏదో ఒక రోజు దీని మీద పూర్తి ఆగ్రహ ఆవేశాలు వెళ్లగక్కే అవకాశం ఉందన్నారు. కావున సంబంధిత అధికారులు పీడీఎస్ వ్యాన్లు, సచివాలయాల్లో ఉన్నటువంటి గత ప్రభుత్వ రంగులను, బొమ్మలను మార్చే దిశగా ప్రయత్నం చేయాలని డిమాండ్లు వినిపిస్తున్నాయన్నారు.

## బంకు బాబు భౌతిక గాయానికి ఉప్పాల ఘన నివాళి



**పెడన, మేజర్ న్యూస్:** మండల పరిధి నడుపూరు గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన సింగంశెట్టి శివ నాగ ప్రసాద్ (బంకు బాబు ) ప్రమాదవశాత్తు మరణించడంతో ఒక మంచి నాయకుడిని కోల్పోయామని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జి ఉప్పాల రాము అన్నారు. ఈ మేరకు బంకు బాబు భౌతిక గాయానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ప్రమాదవశాత్తు శివ నాగ ప్రసాదు మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలుపుతూ నాగప్రసాద్ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజుల పార్టీ వాణిఅచ్యుతారావు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు తదితరులుఉన్నారు.

# సంక్రాంతి తర్వాత జన్మభూమి

(మొదటిపేజీ తరువాయి)

తద్వారా రీఓపెన్ కాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులకు సూచించారు. భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) జయలక్ష్మి మంగళవారం అమరావతి సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం లో వచ్చిన అర్జీల పరిష్కారం, నీటి తీరువా వసూళ్లు, భూముల రీ సర్వేపై ప్రజల నుండి అందిన అర్జీల పరిష్కారం, ఫ్రీ హోల్డ్ భూముల వెరిఫికేషన్ తదితర అంశాలపై సమీక్షించారు. కలెక్టర్ తమ నివాసం నుండి వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు. రాష్ట్రంలో ప్రజల నుండి అందే గ్రీవెన్స్ లో ఎక్కువ శాతం రెవెన్యూ సంబంధించినవి కావటం చేత రెవెన్యూ పిటిషన్స్ స్వీకరించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, వస్తున్న రెవెన్యూ పిటిషన్స్ తగ్గించాలని సిసిఎల్ఏ కలెక్టర్లకు సూచించగా, కలెక్టరేట్లో మీకోసం హాలు ప్రక్కనే సేవల కేంద్రం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. భూ కబ్జాలకు, భూ ఆక్రమణలకు మధ్య తేడా గమనించి కరెక్ట్ క్లాసిఫికేషన్ చేసి సంబంధిత విభాగాలకు పరిష్కారం నిమిత్తం పంపాల్సి ఉంటుందని అధికారులతో అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ భూములను పరిరక్షించి నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ అధికారులకు



సూచించారు. ఈ నెలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించుటకు సన్నద్ధం కావాలని, జనవరిలో సంక్రాంతి తర్వాత ప్రభుత్వం జన్మభూమి నిర్వహించనున్నదని అందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ కె చంద్రశేఖర రావు, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, గ్రీవెన్స్ సెల్ సూపర్నెంట్ బేగ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి ఎదగాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మానవత సేవాసంస్థ సేవా కార్యక్రమాలలో భాగంగా ప్రతిభ అవార్డుల ఫంక్షన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పలు అంశాల మీద అవగాహన వారిని ప్రోత్సహించడం తెలిపారు. దీనిలో భాగంగా మంగళవారం మచిలీపట్నం మానవత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు శ్రీరామ్, జిల్లా విద్యాశాఖాధికారి పి వి జె రామారావు సమక్షంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ప్రతిభా పురస్కారాలు చిలకలపూడి సిపిఎం హైస్కూల్లో మానవత స్వచ్ఛంద సంస్థ తరుపున అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖాధికారి పి వి జె రామారావు మాట్లాడుతూ విద్యార్థుల లో నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసము, కెరీర్ మీద అవగాహన కల్పించారు. విద్యార్థులు ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి ఎదగాలని, దానికి చదివే ఆయుధమని రామారావు తెలిపారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చన్నారు. ఆద్యంతం డి ఈ ఓ ప్రసంగం విద్యార్థులను ఆకట్టుకుంది. అలాగే సభను ఉద్దేశించి డిఇఓ ప్రసంగిస్తూ మచిలీపట్నం మానవతా స్వచ్ఛంద సంస్థ తరుపున వీరు చేస్తున్న సేవా కార్యక్రమాలు అద్భుతం అని కొనియాడారు.మానవత విద్యాకిట్ లోని నవరత్నాలు అయిన మానవత ప్రతిభ సర్టిఫికేట్, మానవత మెడల్. మానవత కెరీర్ పాంప్లెట్, పెద్దబాలశిక్ష, డిక్షనరీ, మెదడుకు మేత, టీటీడీ వారి భగవద్గీత, స్టార్ క్యూ వారి మ్యాత్స్ టేబుల్స్,శ్రీ పబ్లిషర్స్ వారి ద్విభాషా పుస్తక నేస్తం, విద్యార్థుల విజయ సోపానాలను ప్రతిభగల విద్యార్థులకు అందించారు. స్టార్ ఫోల్డర్ లాంటివి విద్యార్థులకు వినూత్నంగా ఉపయోగపడే విధంగా ఇవ్వడం అనేది చాలా గొప్ప విషయం అన్నారు. వీరు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని ఆశిస్తున్నానన్నారు. విద్యార్థులలో మొబైల్ ఫోన్ల వాడకం తగ్గించాలని సూ చించారు. వారికి డిజిటల్ డిటాక్స్ చేయాలని సూచించి ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థుల పుస్తక పఠనంపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. అనంతరం గత సంవత్సరం 7,8,9 తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానములు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు మానవత విద్యాకిట్స్ అందించారు.ఈ కార్యక్రమంలో మచిలీపట్నం మానవత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు శ్రీరామ్ ,స్టార్ సంస్థల డైరెక్టర్ బి అయ్యప్ప స్వామి,ముదిగొండ శాస్త్రి పాల్గొన్నారు.

# 15న జరగే మాలలు మహా గర్జన సభను విజయవంతం చేయండి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఈనెల 15న గుంటూరు జిల్లా నల్లపాడు లో జరిగే మాలల మహా గర్జన సభను విజయవంతం చేయాలని అఖిలభారత మాల సంఘాల జేఏసీ చైర్మన్ ఉప్పులేటి దేవి ప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం స్థానిక ఏవన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పునివ్వడం రాజ్యాంగ విరుద్ధమని, ఎస్సీ వర్గీకరణను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఇది ఎస్సీ వర్గాల మధ్య అనైక్యత ను తీసుకు వస్తుందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు ఎస్సీలకు వ్యతిరేకమని ఈ తీర్పు తో 59 కులాలు నష్టపోతాయన్నారు. దీనితోపాటు క్రిమిలేయర్ విధానాన్ని కూడా అమలు చేయాలని చెప్పడం మాదిగల తో సహా ఎస్సీ లందరికీ నష్టం జరుగుతుందన్నారు. దేశంలో 22 శాతం ఎస్సీ జనాభా ఉంటే అందులో కేవలం 15 శాతం మాత్రమే రిజర్వేషన్లు కల్పిస్తున్నారని దానిని 22 శాతానికి పెంచాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. ఆనాడు రాజ్యాంగంలో ఎస్సీ కులాలను అన్నిటిని ఒక షెడ్యూల్ గా చేసి దానికి షెడ్యూల్డ్ కులంగా నామకరణం చేసి అంబేద్కర్ రిజర్వేషన్లు కల్పించారని గుర్తు చేశారు. నేడు ఆయన విధానాలకు విరుద్ధంగా వారి రాజకీయ ప్రయోజనాల కోసం ఎస్సీలను విడగొట్టే వర్గీకరణను అమలు చేయడానికి సిద్ధపడుతున్నారు. అన్నారు. అయితే సుప్రీంకోర్టు తీర్పు అమలు చేయాలంటే ముందు దేశంలో కుల గణన జరగాలన్నారు కుల గణన జరగకుండా రిజర్వేషన్లు ఎట్లా కేటాయిస్తారని దేవి ప్రసాద్ ప్రశ్నించారు దేశంలో 23 రాష్ట్రాలు ఈ వర్గీకరణను వ్యతిరేకిస్తుంటే ఆంధ్ర తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం వర్గీకరణ అమలు చేయడానికి సిద్ధపడుతున్నాయన్నారు 2004లో చంద్రబాబు నాయుడు అధికారంలో ఉండి వర్గీకరణ పేరుతో రిజర్వేషన్లు కల్పించడంతో ఓడిపోవడం జరిగిందని తిరిగి మరల ఇప్పుడు అదే విధానాన్ని కొనసాగిం చేందుకు ఆత్రుత పడుతున్నారని మెజార్టీ జనాభా కలిగిన మాలల చేతిలో మరోసారి పరాభవం తప్పదని గుర్తు చేశారు. వర్గీకరణ అమలు జరగాలంటే పార్లమెంటులో 2/3 మెజార్టీతో ఆమోదం పొందాలని లేనిపక్షంలో అది అమలు సాధ్యం కాదన్నారు. గతంలో వివి చిన్నయ్య తీర్పు ప్రకారం వర్గీకరణ కుదరదని చెప్పితే ఇప్పుడు తిరిగి మరలా అదే సుప్రీంకోర్టు వర్గీకరణ చేసుకో వచ్చునని రాష్ట్రాలకు అవకాశాలు కల్పించడం సరి అయింది కాదన్నారు. ఏ తీర్పు ప్రకారం వర్గీకరణ చేస్తారు చెప్పాలని రెండు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులేనని చెప్పారు అందువల్ల అంబెద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేయాలని ఆయన సూచనల మేరకే ఎస్సీలకు రిజర్వేషన్లు కల్పించాలని లేనిపక్షంలో కోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ లందరికీ నష్టం జరుగుతుందని తెలిపారు అందువల్ల రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేయతలపెట్టిన వర్గీకరణ అమలును నిలుపుదల చేయాలని ఎస్సీలకు రావలసిన సబ్ ప్లాన్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మాదిగల పట్ల చంద్రబాబు నాయుడుకు ప్రత్యేకమైన అభిమానం ఉంటే ఈడబ్ల్యూఎస్ ద్వారా ఐదు శాతం అదనంగా వారికి రిజర్వేషన్లు ఇచ్చుకోవచ్చునని సూచించారు. ఇప్పటికే రిజర్వేషన్ల వల్ల ఎటువంటి ప్రయోజనం లేక ఉపాధి లేక ఉద్యోగాలు లేక బ్యాక్ లాగ్ పోస్టులు కూడా పొందలేక ఎస్సీలు ఎన్నో ఇబ్బందులు పడుతుంటే వర్గీకరణ పేరుతో వారిని మరింత నష్టానికి గురి చేసే ప్రయత్నాన్ని చంద్రబాబు నాయుడు మానుకోవాలన్నారు ప్రైవేట్ సెక్టార్లో ఎస్సీలకు అవకాశం ఉండదని ప్రభుత్వం రంగం రోజురోజు కు ప్రైవేటు వరం అయిపోతుందని అందువల్ల ఉద్యోగాలే లేక ఎస్సీలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈనెల 15న వర్గీకరణకు వ్యతిరేకంగా గుంటూరులోని నల్లపాడు వద్ద జరిగే మాలల మాలల మహా గర్జనను విజయవంతం చేయాలని దేవి ప్రసాద్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి మాలలు పెద్ద సంఖ్యలో పాల్గొని సుప్రీంకోర్టు తీర్పును వర్గీకరణ వ్యతిరేకిస్తూ గర్జించవలసిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అద్యక్షుడు పంతగాని రమేష్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోవా గోవర్ధన్, పుల్లగోరు రాజేంద్ర, జై భీమ్ భారత్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ సముద్రాల అంబేద్కర్, కర్ర సుధాకర్, మాల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మిల్లర్లు అన్ని రకాల ధాన్యం కొనుగోలు చేయాలి

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** రైతు సేవా కేంద్రం నారమ్స్ ప్రకారం మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ స్థానిక ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ కు విన్నవించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో రైతులు, మిల్లర్లు, అధికారులతో ధాన్యం కొనుగోళ్ళపై ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేంద్రనాథ్ బెనర్జీ మాట్లాడుతూ రైతు సేవ కేంద్రం నారామ్స్ ప్రకారం రైస్ మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేయడం లేదని పేర్కొన్నారు. రైతు పండించిన అన్ని రకాల పంటలను ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతు సేవా కేంద్రంలో వచ్చిన తేమ శాతం కంటే మిల్లర్ల దగ్గర తేమశాతం పెరుగుతుందని, దాని ఆంతర్యం ఏమిటో తమకు అర్థం కావడం లేదని బుద్ధప్రసాద్ కు వివరించారు. రైతు సేవా కేంద్రాల్లో డ్రయర్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటే రైతులకు ఉపయోగకరం గా ఉంటుందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. రైతుల బలహీనతను ఆసరాగా చేసుకుని మిల్లర్లు దోపిడీకి పాల్పడుతున్నారని వివరించారు. మిల్లర్ల దోపిడీ నుండి రైతులను కాపాడాలని ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్‌కు విన్నవించారు. అనంతరం ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ఎంటీయూ 1262, ఎంటీయూ 1318 రకం కూడా తప్పనిసరిగా కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. రైతులు ముందుగా రైతు సేవా కేంద్రానికి వెళ్లి ధాన్యం విక్రయాలకు ప్రభుత్వ అధికారుల సహకారం తీసుకోవాలని సూచించారు. రైతులకు నష్టం కలుగకుండా ధాన్యం కొనుగోళ్లు చేయాలని మిల్లర్లకు ఎమ్మెల్యే సూచించారు.



సమావేశంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, దివితాలూకా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సీహెచ్.శ్రీనివాసరావు, ఎంపీపీ కోట విజయరాధిక, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఇంచార్జి తహసీల్దార్ జి శ్రీలత, ఎంపీడీఓ డాక్టర్ అనగాని వెంకటరమణ, సివిల్ సప్లైస్ డీటీ శ్రీనివాసరావు, ఏఓ జీ.సాయి సింధు, ఆర్ఐ కృష్ణమోహన్, రైతు ప్రముఖులు నిడమానూరు దిలీప్ కుమార్, యార్లగడ్డ శ్రీనివాసరావు, మోర్ల శివ, గొరిపర్తి సుబ్బారావు, హనుమానుల బెనర్జీ, వేమూరి రత్నగిరి, గుత్తికొండ వంశీకృష్ణ, వాసిరెడ్డి రాకేష్, శివప్రసాద్, మేకా శివ నాగేశ్వరరావు, తాతా ప్రదీప్, పరిశే మౌళి, జనసేన నాయకులు బొందలపాటి వీరబాబు, సూదాని నందగోపాల్, రైతు నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సామాజిక తనిఖీ రూ.2.17లక్షల రికవరీ



**కృత్తివెన్ను డిసెంబర్ 3 మేజర్ న్యూస్ :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2023 -24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గత పది రోజులుగా ఎస్ఆర్పి సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామాలలో సామాజిక తనిఖీ నిర్వహించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ నిధులు రూ. రెండు లక్షల 17 వేల రూపాయలు సామాజిక బృందం తనిఖీల్లో నిధులు దుర్వినియోగం అయినట్లు తనిఖీ అధికారి సత్యనారాయణ ప్రజా వేదికలో వెల్లడించారు. గ్రామాల వారిగా జరిగిన పనులు వాటి కోసం ఖర్చు చేసిన నిధులు తదితర వాటిని సభలో వినిపించారు. పిడి ఎన్ వి శివప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ దుర్వినియోగం అయిన సొమ్మును వెంటనే రికవరీ చేయాలని సూచించారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పని కల్పించే విధంగా ప్రణాళిక రచించాలని అధికారులను ఆదేశించారు. పనులు జరిగిన చోట దానికి సంబంధించిన సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి సురేష్, ఇన్చార్జి ఎంపీడీవో, ఎపివో సైదారావు, ఈసీ హర్షవర్ధన్ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సామాజిక వర్గానికి ప్రాధాన్యత కల్పించాలి



**కంచికచర్ల డిసెంబర్ 3 మేజర్ న్యూస్ :** జిల్లాలో యాదవ సామాజిక వర్గానికి నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అల్లాడి కోటేశ్వరరావు కోరారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు యాదవ్ ను మర్యాద పూర్వకంగా అల్లాడి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా యాదవ సంఘం నాయకులు కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో యాదవ సామాజిక వర్గానికి నామినేటెడ్ పదవులలో సముషిత స్థానం కల్పించి తగిన ప్రాధాన్యతను ఇవ్వాలని పల్లా శ్రీనివాసరావు యాదవ్ కి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు మరక శ్రీనివాస యాదవ్, విశ్రాంతి ఎస్సై నాచరాయ్య, మైలవరం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు పటాపంచల నరసింహ రావు, నందిగామ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు పొదిలి విజయకృష్ణ, జగ్గయ్యపేట నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు ఆవుల రామారావు, తిరువూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు నాగరాజు , మాజీ ఉమ్మడి జిల్లా గొర్రెల కాపరి సంఘం అధ్యక్షుడు గొర్రిపత్తి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# హోటల్స్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన కమిషనర్ రమణబాబు





**నందిగామ, డిసెంబర్ 3, మేజర్ న్యూస్ :** ఫుడ్ లైసెన్స్ లేకుండా హోటల్స్ నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటా ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న హోటల్ నిర్వాహకులకు నందిగామ పురపాలక సంఘం కమిషనర్ ఈవీ రమణబాబు వార్నింగ్ ఇచ్చారు. మంగళవారం పట్టణంలో పర్యటిస్తూ ప్రజల ఆరోగ్యానికి హాని కలగజేస్తే చూస్తూ ఊరుకోను అన్నారు. పట్టణ పరిధిలోని సీఎం రోడ్డులోని హోటల్స్‌ను తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్ తనిఖీ సమయమున హోటల్స్ నిర్వహించు హోటల్ యజమానులు ఫుడ్ లైసెన్సు లేకుండానే వారి ఇష్టానుసారముగా రోడ్డు మీద నిర్మించిన డ్రైనేజి ల మీద వారి యొక్క దుకాణాలు నిర్వహించుచూ వారి యొక్క వాడకమును రహదారిలోని డ్రైనేజి లో కలుపుతున్నందున డ్రైనేజి వ్యవస్థ దెబ్బతినుచున్నది. కావున హోటల్ యజమానులను ఫుడ్ లైసెన్సు లేకుండా హోటల్స్ నిర్వహించినయెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని హెచ్చరించడమైనది.హోటల్స్ లోపల ఎటువంటి శుభ్రత కూడా పాటించకుండా యాదేచ్ఛగా హోటల్స్ నిర్వహించుచున్నారు. అందువలన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనచో అట్టివారిపై తగు చర్యలు తీసుకొనబడునని హెచ్చరికలు జారీ చేసియున్నారు. ఆదేవిధముగా హోటల్స్ నిర్వహించు యాజమానులను వారి హోటల్స్‌లో ఉన్న మంచి నీటిని డ్రైనేజిలో కలిపే విధంగా, నిరుపయోగకరమైన వాడకంను నిల్వ ఉంచి బయటకు వెళ్ళే ప్రత్యామ్నాయ మార్గమును చూసుకొన వలసినదిగా హెచ్చరించుచూ గురువారం సీఎం రోడ్డులో ప్రత్యేక శానిటేషన్ నిర్వహించ వలసిందిగా వార్డు శానిటేషన్, ఎన్విరాన్మెంట్ సెక్రెటరీ వారలను ఆదేశించారు. సదరు తనిఖీలో నందిగామ పురపాలకసంఘ, శానిటరీ ఇన్స్పెక్టర్ సచివాలయ వార్డు శానిటేషన్, ఎన్విరాన్మెంట్ సెక్రెటరీ వారలు పాల్గొన్నారు.

## ఏపీలో మౌలిక సదుపాయాల వృద్ధికి టాటా ట్రక్కుల మద్దతు



**గుంటూరు మేజర్ న్యూస్ :** పెద్ద ఎత్తున పెట్టుబడులు, ప్రాజెక్టులు కీలక పరిశ్రమలకు ఉత్పాదక శక్తి కేంద్రంగా మారడంతో ఆంధ్రప్రదేశ్ గణనీయమైన మౌలిక సదుపాయాల వృద్ధిని సాధిస్తోంది. నిర్మాణం, మైనింగ్, లాజిస్టిక్స్ కార్యకలాపాల్లో కార్గో, నిర్మాణ సామగ్రి మొదలైన వాటి తిరుగులేని మొబిలిటీకి మద్దతు ఇవ్వడానికి నమ్మకమైన హెవీ డ్యూటీ ట్రక్కులను డిమాండ్ చేస్తాయి. టాటా మోటార్స్ ట్రక్స్ వైస్ ప్రెసిడెంట్, బిజినెస్ హెడ్ రాజేష్ కౌల్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఏపీ ప్రతిష్టాత్మకతకు మద్దతుగా నిర్మించబడిన తన విస్తృత శ్రేణి ఇంధన సమర్థవంతమైన, విశ్వసనీయ, సురక్షితమైన వాణిజ్య వాహనాలతో డిమాండ్‌ను తీర్చడానికి టాటా మోటార్స్ సిద్ధంగా ఉందని అన్నారు. తమ ఉత్పత్తులు, కస్టమర్ కేంద్రిత విధానం, వినూత్న పరిష్కారాలతో రాష్ట్ర పురోగతికి సహాయపడటంలో సమగ్ర పాత్రను పోషిస్తామని అన్నారు

## ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ మొబైల్ యాప్ ఐప్రు



**విజయవాడ మేజర్ న్యూస్ :** ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్, దాని సలహాదారుల కోసం ప్రత్యేకంగా అందించే మొబైల్ యాప్, ఐప్రు ఎడ్జ్ వారి ఉత్పాదకతలో 37శాతం పెరుగుదలకు దారితీసింది, ఫలితంగా వారికి అధిక ఆదాయమూ వచ్చింది. ము ఖ్యంగా, ఐప్రు ఎడ్జ్ని ఉపయోగించే 98.1శాతం ఏజెం ట్లకు అదే రోజు కమీషన్లు చెల్లించబడ్డాయి. ఎంపిక చేయబడిన డిస్ట్రిబ్యూటర్లకు అదే రోజున కమీషన్లను చెల్లించే మొదటి జీవిత బీమా సంస్థ, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్, కంపెనీ 2 లక్షలకు పైగా సలహాదారుల నెట్వర్క్ను కలిగి ఉంది. కంపెనీ అగ్ర సలహాదారులలో దాదాపు 61శాతం మంది ఇప్పుడు తమ వ్యాపారాన్ని వృద్ధి చేసుకోవడంలో సహాయపడే యాప్ను చురుకుగా ఉపయోగిస్తున్నారు.

## అవనిగడ్డలో ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** వైకల్యం అనేది శరీరానికే కానీ మనసుకు కాదని, దివ్యాంగులు మానసిక ధైర్యంతో ముందుకు సాగాలని ఎంఈఓ 2 అన్నపురెడ్డి పిచ్చయ్య అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక భవిత సెంటర్లో మంగళవారం దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఈఓ 2 మాట్లాడుతూ దివ్యాంగులు తమకు అనుకూలమైన రంగాలలో విజయం సాధిస్తున్నారని, మనోధైర్యంతో ముందు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి ఎన్ బి గోపాల్, సెక్టోరియల్ అధికారి ఏ ఎం ఓ శ్యాము, ఐ డి ఎస్ ఎస్ సుబ్బారావు, ఆర్ పి లు నాగదుర్గ, నాగమణి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.సి డబ్ల్యు ఎస్ ఎన్ పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టి దివ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీ చైతన్య స్కూల్లో సృజనాత్మక అంశాలపై పోటీలు



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ చైతన్య స్కూల్లో సోషల్ వీక్ (సామాజిక వారం)లో భాగంగా 3, 4, 5వ తరగతి పిల్లలకు సృజనాత్మకమైన, వినూత్నమైన ఆలోచనలు పెంపొందించే విధంగా వివిధ అంశాలపై మంగళవారం పోటీలు నిర్వహించారు. న్యూస్ పేపర్ మేకింగ్, ఆర్ట్, స్టేట్ వైజ్ ఫుడ్ కార్నివాల్ వంటి అంశాల్లో పోటీలు నిర్వహించి విజేతలకు ఎస్ఐ సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. విద్యార్థినీ, విద్యార్థులు సెల్ ఫోన్లను పక్కనపెట్టి క్రమశిక్షణ, పట్టుదలతో శ్రద్ధగా చదివినప్పుడే ఉన్నత స్థాయికి ఎదిగి అందరి మన్ననలు పొందుతారని చల్లపల్లి ఎస్సై పి.ఎస్.వి.సుబ్రహ్మణ్యం అన్నారు.పిల్లలకు చదువుతోపాటు సామాజిక అంశాలపై కూడా అవగాహన కల్పించేందుకు శ్రీ చైతన్య స్కూల్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. తరగతి గదులలో పాఠాలకు మాత్రమే పిల్లల్ని పరిమితం చేయకుండా చుట్టూ జరిగే అంశాలపై కూడా అవగాహన కల్పించినప్పుడే వారు మరింత ఉన్నతంగా ఆలోచించి వృద్ధులకు వస్తారని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డి.సురేష్, ప్రైమరీ ఇన్చార్జి ఎస్తేరు రాణి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**ఏ.కొండూరు, డిసెంబర్ 3, మేజర్ న్యూస్:** మండలంలోని కంభంపాడు ప్రాథమిక పాఠశాల మెయిన్ లో ఉన్న భవిత సెంటర్లో బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి అందే ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని , తల్లితండ్రులు వారి యొక్క పిల్లలు దివ్యాంగులుగా ఉన్నారని బాధపడకూడదని వారిలో ఉన్న నైపుణ్యాన్ని తెలుసుకొని వారిని ప్రోత్సహించాలని అన్నారు. ప్రత్యేకవిద్య ఉపాధ్యాయులు ఫణీంద్ర శ్రీనివాస్, లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ప్రభుత్వం ఉపకరణాలు, వినికిడి యంత్రాలు అనేక ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరానికి 30 మంది బాలికలకు ఒక్కొక్కరికి రెండు వేల చొప్పున ఉపకారవేతనం , ఇంకా ఎస్కార్ట్ అలవెన్స్ కు 29 మందికి ఒక్కొక్కరికి మూడు వేల చొప్పున, రవాణా భత్యానికి 35 మందికి 3 వేల చొప్పున, హోమ్ బేస్ ఎడ్యుకేషన్ పిల్లలకు 10 మందికి ఒక్కొక్కరికి 3వేల చొప్పున నేరుగా తల్లితండ్రుల బ్యాంకు ఖాతాల యందు జమ చేయడం జరిగిందన్నారు. దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్త పరిచి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేశారు. వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించి బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కె. ఉమాదేవి,జెస్సీరాణి విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**ఏ.కొండూరు, డిసెంబర్ 3. మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏ డి ఏ జె కెనడి పేర్కొన్నారు. మండలంలోని ఏ కొండూరు గ్రామంలో బుధవారం ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ భీమా రైతులు తమ పంట పొలాలను భీమా చేయించుకోటానికి కామన్ సర్వీస్ సెంటర్ సి ఎస్ సి లో రబీ క్రాప్ ఇన్సూరెన్స్ పోర్టల్ లాగిన్ ఓపెన్ అయిందన్నారు. కావున రైతు సోదరులు అందరూ తమ పంట పొలాలకు ఇన్సూరెన్స్ చేయించుకోవాల్సిందిగా కోరారు. క్రాప్ ఇన్సూరెన్స్ కొరకు కావలసిన డాక్యుమెంట్ లు ఆధార్ కార్డ్, పట్టాదారు పాస్ పుస్తకం, బ్యాంక్ అకౌంట్, రైతు సేవ కేంద్రంలో ఇచ్చే క్రాప్ ఇన్సూరెన్స్ సర్టిఫికెట్, ఫోన్ నెంబర్ తీసుకువెళ్లి దగ్గరలో ఉన్న మీసేవ కేంద్రాల్లో భీమా చేయించుకోవాలని సూచించారు. ఈ బీమాకు కౌలు రైతులు కూడా అర్హులైనని తప్పనిసరిగాకౌలు రైతు గుర్తింపు కార్డు ఉండాలన్నారు. మీ యొక్క ప్రాంతాన్ని బట్టి వరి, మొక్కజొన్న,శనగ జొన్న, పెసర, మినుము, వేరుశనగ మొదలైన పంటలకు ప్రీమియం చేయడం జరుగుతుందన్నారు. రైతు కట్టవలసిన ప్రీమియం వరి ఎకరానికి 126రూపాయలు, మొక్కజొన్న ఎకరానికి 126 రూపాయలు సెనగ ఎకరానికి 56 రూపాయలు, ఈనెల 15వ తేదీ లోపుపంటలు భీమా చేయించుకోవాలన్నారు. ఏవో టిప్పుసుల్తాన్ పలువురు పాల్గొన్నారు.

## ఏపీఐఐసి డైరెక్టర్ రాజేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన నరేష్



**పామర్రు డిసెంబర్ 3 మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక వసతుల కార్పొరేషన్ (ఏపీఐఐసి) డైరెక్టర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్‌ను ఆయన స్వగృహంలో పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్ మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నరేష్ తో పాటు పమిడిముక్కల మండల అధ్యక్షులు సనక కిరణ్, కృష్ణాజిల్లా సంయుక్త కార్యదర్శి అంబటి రాజ్యలక్ష్మి, పామర్రు మండల అధ్యక్షులు గుంప గంగాధరరావు, రాపర్ల ఎంపీటీసీ సభ్యులు కూనపరెడ్డి సుబ్బారావు తదితరులు పాల్గొని రాజేష్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# కొత్తగా 1600 నూతన బస్సులు కొనుగోలు చేస్తున్నాం

### ఆర్టీసీ ప్రయాణికులకు శుభవార్త చెప్పిన ఆర్టీసీ ఛైర్మన్





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 1,600 నూతన బస్సులు కొనుగోలు చేసేందుకు ఆర్డర్ ఇచ్చినట్లు ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ తెలిపారు.. వీటిలో ఇప్పటికే 900 బస్సులు అందుబాటులోకి వచ్చాయని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా విజయవాడ బస్ డిపోలో నూతన బస్ సర్వీసులను కొనకళ్ల ప్రారంభించారు. కొత్తగా కొనుగోలు చేస్తున్న 1,600 బస్సులను రాష్ట్రవ్యాప్తంగా నడపనున్నట్లు ఆర్టీసీ ఛైర్మన్ తెలిపారు. లాభాల బాట పట్టిస్తాం.. ఆర్టీసీని తిరిగి లాభాల బాటలోకి తీసుకువెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు కొనకళ్ల చెప్పారు. ఇందుకు ఆర్టీసీ జోనల్ ఛైర్మన్లు, అధికారులతో కలిసి కార్యాచరణ రూపొందించినట్లు కొనకళ్ల వెల్లడించారు. ముందుగా దెబ్బతిన్న బస్టాండ్లలో అభివృద్ధి పనులు చేపడతామని ఆయన చెప్పారు. ఏపీలో ఎలక్ట్రికల్ బస్సులను పెద్దస్థాయిలో నడిపేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఆయన చెప్పారు.మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేసేందుకు అధ్యయనం చేస్తున్నట్లు ఆర్టీసీ ఛైర్మన్ తెలిపారు. త్వరలోనే మహిళలకు శుభవార్త చెబుతామని ఆయన చెప్పారు. మరికొన్ని రోజుల్లో ఉచిత బస్సు పథకంపై విధివిధానాలు ప్రకటించి, పథకం అమలు చేస్తామని శుభవార్త చెప్పారు కొనకళ్ల. ప్రైవేటు బస్సులకు దీటుగా ప్రజలకు ఆర్టీసీ ద్వారా మెరుగైన సేవలు అందిస్తామని ఆయన వెల్లడించారు.

**సమస్యలు పరిష్కరిస్తాం.**

ఆర్టీసీ కార్మికులకు సైతం న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. వారి సమస్యలను పరిశీలించి, ప్రాధాన్యతా క్రమంలో పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఆర్టీసీని నిర్వీర్యం చేసిందని కొనకళ్ల మండిపడ్డారు. ప్రస్తుతం సమస్యలన్నిటినీ పరిష్కరించి, ఆర్టీసీని లాభాల బాట పట్టించడమే తమ ప్రధాన ధ్యేయమని ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ చెప్పారు..

# అవనిగడ్డ ప్రధాన సమస్యలపై స్పందించండి

### జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాజనాల వీరబాబు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నియోజవర్గ ప్రధాన కేంద్రమైన అవనిగడ్డ పట్టణంలో ప్రధానంగా మూడు సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాజనాల వీరబాబు మంగళవారం రెవిన్యూ,మండల పరిషత్ కార్యాలయాల్లో వినతి పత్రాలు సమర్పించారు. గ్రామంలో ఏ కొద్దిపాటి వర్షం పడిన డ్రైనేజీ వ్యవస్థ సరి లేకపోవడంతో ప్రధాన రహదారులపై మురుగునీరు తిష్ట వేస్తుందని దీనితో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు మురుగు పోయే మార్గం లేక ఎక్కడికి అక్కడ నిలవడంతో దోమలు ఉధృతంగా వ్యాప్తి చెంది పలు రకాల వ్యాధులకు కారణమవుతుందన్నారు. యుద్ధ ప్రాతిపదికన డ్రైనేజీ యూటీ ల పూడికలు తీసి డ్రైనేజీ వ్యవస్థను ప్రక్షాళన చేయాలన్నారు. అవనిగడ్డ నాగాయలంక ప్రధాన రహదారి పక్కన గల డంపింగ్ యార్డ్ నుండి వచ్చే దుర్వాసన, చెత్త కు మంట పెట్టడంతో వచ్చే పొగ కారణంగా ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని, ఆ ప్రదేశంలో కుక్కలు, పందులు యదేచ్ఛగా తిరుగుతూ, వాహన ప్రమాదాలు నిలయంగా మారుతోందన్నారు. ప్రభుత్వం, అధికారులు ప్రత్యేక దృష్టి సారించి చెత్తను రీసైక్లింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. తాగునీటి అవసరాల కోసం 2005 లో గ్రామ నడిబొడ్డున ఉన్న గుర్రప్ప చెరువును పూర్తిగా ప్రక్షాళన చేసి ఫిల్టర్ బెడ్ నిర్మాణం చేసి అప్పటి గవర్నర్ ఎన్ డి తివారి చేతుల మీదుగా ప్రారంభించిన అది కాస్త మూడు నాళ్ళ ముచ్చటగా మారడంతో అప్పటినుండి ఫిల్టర్ చేసిన మంచినీటిని ఇవ్వకుండా డైరెక్ట్ గా త్రాగు నీరు సరఫరా చేస్తున్నారు. తాగునీరు డంపింగ్ యార్డ్ మురుగునీరు పోయే డ్యూటీలపై అధికారులు దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరించాలని జనసేన నాయకులు వీరబాబు వినతి పత్రాలు సమర్పించారు.

# కరెంటు బిల్లుల మోత మొదలైంది...

**కంచికచర్ల డిసెంబర్ 3 మేజర్ న్యూస్ :** ఏ ప్రభుత్వమైనా పేద, సామాన్య, మధ్య,తరగతి ప్రజలను సంక్షేమ పథకాల పేరుతో దోచుకోవడం పరిపాటిగా మారింది. పథకాలు ఆశ జూపి చార్జీల పెంపు రూపంలో మోత మోగిస్తున్నారు. గత ప్రభుత్వంలో కరెంట్ బిల్లులు అనేకమార్లు పెంచి ప్రజలపై బాదుడే బాదుడు బిగించారు.దానికి తగ్గేదేలే అంటూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం అంతకంటే ఎక్కువ మోత మోగిస్తూ వినియోగదారుల వెన్ను విరుస్తున్నారు. డిసెంబర్ నెల ప్రారంభంలో కరెంటు బిల్లులు చూస్తే వినియోగదారులకు కంటనీరు కారుతుంది.ఆచార్జీలు ఈ చార్జీల పేరిట ప్రజల నుండి అధిక మొత్తంలో బిల్లులు వసూలు చేస్తున్నారు.ప్రస్తుతం విద్యుత్




ఛార్జీలలో అదనంగా ఫిక్స్డ్ చార్జెస్ 75 కస్టమర్ చార్జెస్ 40 ఎలక్ట్రిసిటీ డ్యూటీ 66ట్రూ అప్ చార్జీ 49 రూపాయల 16 పైసలు ఎఫ్ పిపిసిఏ చార్జ్ 47.49 పైసలు.(4/22), ఎఫ్ పి పి సి ఏ ఛార్జ్ (10/24) 23.60 పైసలు చొప్పున ప్రతినెల అదరపు చార్జీల రూపంలో భారం పడుతుంది.కానీ డిసెంబర్ నెల బిల్లులో గత నెల కంటే 72 రూపాయలు అదనంగా రావడం విశేషం. ఒక వినియోగదారుడు వాడుకున్న విద్యుత్తు 66 యూనిట్లకు గాను 392 రూ అయితే అదనపు చార్జీలతో కలిపి మొత్తం 694 రూ వచ్చింది.గత నెలకి ఈ నెలకి అదనపు చార్జీల రూపంలో 72 రూపాయల పెరగడం ప్రధాన అంశం. వినియోగదారులపై ప్రభుత్వం మోయలేని భారాన్ని మోపి ఇబ్బందులకు గురిచేస్తుందని వినియోగదారుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెరిగిన విద్యుత్ చార్జీలతో సామాన్య,పేద, మధ్యతరగతి ప్రజలు లబోదిబోమంటున్నారు.చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో బహిరంగ సభల యందు ప్రజలందరి సమక్షంలో కరెంటు చార్జీలు పెంచనని పదే పదే మాట ఇచ్చి దానికి భిన్నంగా విద్యుత్ చార్జీల మోత మోగించడం ప్రజల్ని మోసగించారని పలువురు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

## కొమ్మారెడ్డి పాఠశాలకు ప్రత్యేక జ్యూరీ అవార్డు ఎంపిక



**బంటుమిల్లి మేజర్ న్యూస్ :** భారతదేశం యొక్క భావి పౌరులను ప్రోత్సహించడంలో విశేషమైన విజయాన్ని సాధించడానికి కృషిని గుర్తించినందుకు హైదరాబాద్ చెందిన బ్రెయిన్ ఫీడ్, ఈటి టెక్స్ సంస్థల ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకమైన ప్రత్యేక జ్యూరీ అవార్డును కృష్ణాజిల్లా బంటుమిల్లికి చెందిన కొమ్మారెడ్డి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను ఎంపిక చేశారు. ఈ అవార్డ్స్ ప్రధానోత్సవం ఈనెల 5వ తేదీన సాయంత్రం హైదరాబాదు మాదాపూర్ లోని హైటెక్స్ లో నిర్వహించనున్నారు. ఈ ప్రత్యేకమైన జ్యూరీ అవార్డును అందుకునేందుకు కొమ్మారెడ్డి స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ ను తమ శ్రేయోభిలాషులు, సహచరులతో కలిసి ఈ కార్యక్రమానికి హాజరవ్వాలని ఆహ్వానం పంపారు.

# హెల్మెట్‌తో ప్రయాణం శ్రేయస్కరం

## పెనుగంచిప్రోలు ఎస్సై అర్జున్





**పెనుగంచిప్రోలు, మేజర్ న్యూస్ :** హెల్మెట్‌తో ప్రయాణించడం మన కుటుంబానికే శ్రేయస్కరమని పెనుగంచిప్రోలు ఎస్సై అర్జున్ అన్నారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మండలంలోని ముండ్లపాడు 65వ జాతీయ రహదారిపై బైక్ చోదకులకు హెల్మెట్ పై పెనుగంచిప్రోలు ఎస్సై అర్జున్ అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించి ప్రయాణం చేస్తున్న వారిని గుర్తించి వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై అర్జున్ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలన్నారు. హెల్మెట్లను ప్రతి ఒక్క వాహన చోదకుడు విధిగా ధరించాలని, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు వాహనచోదకులకు ఎక్కువ శాతం నష్టం హెల్మెట్ లేకపవడం వలనే జరిగిందని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు.

రోడ్డు ప్రమాదాలతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ప్రతి ఒక్కరూ నియమాలను పాటించి తమ కుటుంబాలకు భరోసాని అందించాలన్నారు. హెల్మెట్ మన శరీరంలో ఒక భాగమన విధంగా వాహనచోదకులు అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్పందన లో దివ్యాంగులకు చేస్తున్న సేవలు అద్భుతం





**దివ్యాంగుల పట్ల సమాజంలో ప్రతి ఒక్కరు ప్రేమతో వ్యవహరించాలి**

**దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వంలో ప్రత్యేక కార్యక్రమాలు**

**ఏపీఐఐసీ డైరెక్టర్, జనసేన రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్**

**గన్నవరం, మేజర్ న్యూస్ :** దివ్యాంగులకును సమాజం నుంచి దూరం చేయకుండా ఉన్నప్పుడే వారిలో ఆత్మవిశ్వాసం నింపగలుగుతామని ఏపీఐఐసీ డైరెక్టర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్ అన్నారు. తల్లిదండ్రులే సంరక్షకులుగా ఉంటే వారిలోని చిన్న చిన్న లోపాలను ధైర్యంగా ఎదుర్కొనే శక్తి వస్తుందని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని అన్నారు. మంగళవారం గన్నవరం మండలం దావాజీగూడెం లో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సెక్రటరీ సంకబత్తుల రజిత వెంకట్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దివ్యాంగులతో కలిసి కాసేపు గడిపారు. స్పందన సంస్థ దివ్యాంగులకు చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడారు.. పుట్టుకతో పిల్లల్లో వచ్చిన చిన్నచిన్న లోపాలను చూసి తల్లిదండ్రులు కృంగిపోకూడదు.. వారే దివ్యాంగులైన తమ బిడ్డలకు కేర్ టేకర్స్ గా మారాలి.. అప్పుడే వారిలో మనోస్థైర్యాన్ని, పుట్టుకతో వచ్చిన లోపాన్ని ఎదుర్కొనే శక్తిని ఇచ్చినవరమవుతాము. దివ్యాంగుల్లో అద్భుతమైన మేధో సంపత్తి, నైపుణ్యం ఉంటాయి. వాటిని వెలికితీసినప్పుడే వారిలో ఆత్మవిశ్వాసం రెట్టింపు అవుతుంది. పవన్ కళ్యాణ్ దివ్యాంగుల పట్ల ప్రత్యేక ప్రేమానురాగాలు కలిగి ఉంటారు. ఎక్కడ ఎంత దూరంలో వారిని చూసినా వెళ్లి పలుకరించి... సమస్యలు తెలుసుకుని వారిలో ధైర్యం నింపిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని అన్నారు.దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చేయాల్సిన అన్ని కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్తుందని తెలిపారు. స్పందన లో చేస్తున్న సేవాకార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవ్వాలని రాజేష్ పిలుపునిచ్చారు.స్పందన మానసిక వికాస కేంద్రానికి అండగా ఉంటామని రాజేష్ అన్నారు. కార్యక్రమంలో భాగంగా వల్లూరి అనురాధ రూ. లక్ష విరాళాన్ని రాజేష్ చేతుల మీదుగా స్పందన సంస్థకు అందజేశారు.

# వివాహ ప్రత్యేక వస్త్రాలు ఆభరణాలతో సూత్రా ఎగ్జిబిషన్ ప్రారంభం





**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశం నలుమూలాలు నుండి అద్భుతమైన గొప్ప వస్త్రాలను సేకరించి అందించే ప్రముఖ ఎగ్జిబిషన్ సూత్రా హోటల్ నోవొటెల్‌లో మంగళవారం ప్రారంభించారు. వధువు అయినా, వివాహ వేడుకలలో పాల్గొనే అతిథి అయినా అద్భుత వస్త్రాలను సూత్రా వివాహ సేకరణల ప్రదర్శన అందిస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రదర్శన బ్రైడల్ ఆభరణాలు, రీగల్ ఉపకరణాలు నుండి విలాసవంతమైన గృహాలంకరణ వస్తువులు వరకు అన్ని ఈ ప్రదర్శనలో లభిస్తాయి అన్నారు. సూత్ర వెడ్డింగ్ స్పెషల్ ఎగ్జిబిషన్ హోటల్ నోవొటెల్ లో డిసెంబర్ 3, 4 తేదీల్లో రెండు రోజులు పాటు నిర్వహిస్తున్నామ న్నారు. సూత్రా ప్రదర్శనలో ముంబై కు చెందిన ఎస్పీ డిజైనర్ జ్యువెలరీ, శ్రీ కాళింది క్రియేషన్, ది జిగ్స్ కలెక్షన్, గుంటూరు పూజా సెలెక్షన్స్, సదా, కాశ్మీర్ హౌస్, లుక్నోవి కుర్తీస్, ప్లాజో, కష్వీ హేండ్ లూం, గాల్స్ గ్యాలరీ, మోహిని ఫ్యాషన్ కోల్‌కతా, హౌస్ ఆఫ్ సాన్విక, కిడ్స్ వండర్ల్యాండ్ , చేనేత చీరలు తదితర ఫ్యాషన్ సంస్థల డిజైన్లు ఏర్పాటు చేశామన్నారు. భారతీయ వివాహాల కళాత్మ కత, సంప్రదాయాన్ని ప్రతిబింబించే హస్తకళాత్మకమైన లెహంగాలు, ఆకర్షణీయమైన చీరలు, టైమ్‌లెస్ షేర్వాణీలు వగైరా విస్తృత శ్రేణిలో అందుబాటులో ఉన్నాయన్నారు. సాంప్రదాయ హస్తకళను ఆధునిక శైలితో సమ్మిళితం చేస్తూ సూత్రా ప్రత్యేకమైన సేకరణలతో అందించే వస్త్రాలు వివాహ వేడుకల మరింత వైభోపేతం చేస్తాయనీ, మెహందీ వేడుక నుంచి గ్రాండ్ రిసెప్షన్ వరకు ప్రతి వేడుకకు అవసరమైన ఎన్నెన్నో వస్త్రాలు ఉపకరణాలను సుత్రాలో చూడవచ్చునని చెప్పారు.



### ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

**మొవ్వ (డిసెంబర్ 3) మేజర్ న్యూస్ :** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన మొవ్వ భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కే మస్తాన్ వివిధ పోటీల్లో విజేతలైన చిన్నారులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్ సభ్యులు వి పరిశుద్ధ రాజు మండల విద్యాశాఖ అధికారులు శివశంకర్, శ్రీలక్ష్మి, ఎస్ఎంకె జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ శ్రీదేవి, ఎంపీ ఎలిమెంటరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. నాగలక్ష్మి, ఐ ఈ ఆర్ టి టీచర్లు చిన్నారులు పాల్గొన్నారు.

### ఈ నెలలో హెల్పింగ్ హాండ్స్ మొత్తం రూ.30వేల సాయం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గూడూరు మండలం మల్లవోలు ఎస్ సీ కాలనీకి చెందిన గుమ్మడి కృష్ణ అనే నిరుపేద కళాకారుడు చనిపోయాడు ఈయన చాలా పేదవాడు ఈయనకి కొడుకులు ఎవరూ లేరు ఒక కూతురు ఉన్నది ఆమె చాలా పేదరాలు మల్లవోలుకి చెందిన హెల్పింగ్ హాండ్స్ అనే స్వచ్ఛంద సంస్థ ఈయన అంత్యక్రియల నిమిత్తం 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసినది. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ యూత్ ప్రెసిడెంట్ పడవల మోహన్ త్రినాధ్ పాల్గొని మాట్లాడుతూ ఈ నెలలో ఆరుగురికి 5000 రూపాయలు చొప్పున మొత్తం 30 వేల రూపాయలు హెల్పింగ్ హాండ్స్ ద్వారా సహాయం చేశామని దీనికి కారణం దాతల సహాయ సహకారాలని, మరువలేనివని వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని చెప్పారు ఈ కార్యక్రమంలో నెహ్రూ మాస్టర్ తదితర హరిజనవాడకు చెందిన పెద్దలు పాల్గొన్నారు.

### అగ్నికి పూరి గుడిసె ఆహుతి

**కుటుంబానికి గోపు సత్యనారాయణ వితరణ**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం మండలం కానూరు పంచాయతీలోని ఈవన సత్యనారాయణ యొక్క పూరి గుడిసె నిన్న సాయంత్రం ప్రమాదవశాత్తు పూరి గుడిసె కాలి పోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కృష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ గోపు సత్యనారాయణ తన వంతు ఆర్థిక సాయంగా నగదు, ప్రభుత్వం తరపున 25 కేజీల బియ్యం, కొంత ఆర్థిక సహాయం బాధితుడైన ఈవన సత్యనారాయణకి ఇచ్చి తమ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.కూటమి ప్రభుత్వం నుండి రావాల్సిన నష్ట పరిహారం కూడా త్వరితగతిన వేగంగా వచ్చేట్టు చర్యలు తీసుకోవాలి అని కానూరు గ్రామ వీఆర్వో గోవిందరాజులకు సూచించారు. ఈ సంఘటన తెలుసుకున్న కానూరు కూటమి నాయకులైన చిటికినేని అయ్యప్ప, గోపు వెంకటరమణ,బొలి శెట్టి నాని, ఈవన ప్రకాశరావు మొదలగు వారు బాధితుడికి భరోసా ఇచ్చారు.

### పేకాట శిబిరంపై దాడి

**కంచికచర్ల డిసెంబర్ 3 మేజర్ న్యూస్ :** పేకాట శివరంపై ఎస్ఐ రాజు సిబ్బందితో దాడి చేసి పేకాటరాయుల్ని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. మంగళవారం గొట్టుముక్కల గ్రామంలో ఏనుగు గట్టు వాగు వద్ద ఖాళీ స్థలంలో పేకాట ఆడుతున్న ఐదుగురిని పట్టుకొని వారి వద్ద 3000 నగదు, ఐదు సెల్ ఫోన్లు, మూడు మోటార్ సైకిల్లు, సీజ్ చేశారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.






## డిసెంబర్ 7 చైతన్య కాలేజీలో మెగా జాబ్ మేళా

**ప్రిన్సిపల్ అమరనేని రమేష్ బాబు**

**నందిగామ, డిసెంబర్ 3, మేజర్ న్యూస్:** పట్టణంలోని చైతన్య జూనియర్, డిగ్రీ కాలేజీలో 7వ తేదీ శనివారం మెగా జాబ్ మేళా" నిర్వహిస్తున్నట్లు కాలేజ్ ప్రిన్సిపాల్ అమరనేని రమేష్ బాబు తెలిపారు. మంగళవారం పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ ఈ జాబ్ మేళాలో నిట్ ఐసీఐసీఐ బ్యాంకు, ఎక్స్పీరియన్స్, టారస్ బీపీఓ సర్వీస్ ఇండియా, ఇండో ఎం. ఐ. ఎం, ఇన్ఫి లోమ్ ఇండియా ప్రైఎలిఎం, పానాసోనిక్, టాటా కెమికల్స్ లిమిటెడ్, కె.ఎం.ఎల్, ఇండస్ కాఫీ ప్రైఎలిఎం, హెండాయి మోబిస్ కంపెనీల్లో రిలేషన్షిప్ మేనేజర్, టెలిసేల్స్ రెప్రజెంటేటివ్, బి.పి.ఒ (ఇంగ్లీష్/తెలుగు), ప్యాకింగ్ అసిస్టెంట్, ఆపరేటర్, టెక్నిషియన్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. పైఉద్యోగాలకు ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐ.ఐ.టి, డిప్లొమో, డిగ్రీ, బి.టెక్ ఉత్తీర్ణులైన 35 సం.లోపు అభ్యర్థులు అర్హులు. వీరికి నెలకు రూ.12,000ల నుండి రూ. 16,000/- వరకు జీతం ం ఇన్సెంటివ్స్, భోజనం, వసతి రవాణా సౌకర్యం ఆయా ఉద్యోగాలను బట్టి ఉంటుంది.ఆసక్తి గల అభ్యర్థులందరూ డిసెంబర్ 07 వ తేదీ శనివారం "చైతన్య జూనియర్, డిగ్రీ కాలేజి, నందిగామ"లో ఉదయం 9 గం.లకు సర్టిఫికెట్స్, జిరాక్స్ లతో హాజరుకావలెను. మరిన్ని వివరాలకు 99515 42075,96669 64444, 630049 0400 నెంబర్లకు సంప్రదించవలసిందిగా తెలిపారు.

## ఈనెల 6న కురుమద్దాలిలో మెగా జాబ్ మేళా




**పామర్రు డిసెంబర్ 3 మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపిఎస్ ఎస్ డిసి), జిల్లా ఉపాధి కల్పన శాఖ, డి ఆర్ డి ఎ - సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను ఈనెల 6వ తేదీశుక్రవారం పామర్రు నియోజకవర్గం కురుమద్దాలి లో గల కొసరాజు పూర్ణ చంద్రరావు కమ్యూనిటీ హాల్ ఆవరణలో గల రూరల్ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్లో"జాబ్ మేళా" నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి డి. విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డా. పి.నరేష్ కుమార్ సంయుక్తంగా తెలియజేసారు. ఈ జాబ్ మేళాలో, సంధ్య ఆక్వా ఎక్స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, కె ఎల్ టెక్నికల్ సర్వీస్, నవతా రోడ్ ట్రాన్స్పోర్ట్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కంపెనీ లలో గల ఉద్యోగాలకు 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, మైక్రో బయోలజీ లేదా జువాలజీలో డిగ్రీ లేదా పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన 18 నుండి 30 సంవత్సరాల లోపు వారు అర్హులని, ఎంపిక అయిన వారికి నెలకు సుమారు రూ. 11,000/- నుండి రూ.16,000/- ల వరకు వేతనముతో పాటు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, డిసెంబర్ 6న నిర్వహించబోయే జాబ్ మేళా కు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు ఏపీఎస్ఎస్ డిసి సంస్థ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి. నరేష్ కుమార్ తెలిపారు. ఆసక్తి, తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https://naipunyam.ap.gov.in/user-registration లింక్లో తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయ్యి, సదరు జాబ్ మేళాకు రెజ్యూమ్ లతో లేదా బయోడేటా ఫోరమ్ లతో పాటు ఆధార్, సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలని, మరిన్ని వివరాలకు 80743 70846 నంబర్ను సంప్రదించాలని తెలిపారు.



## టీడీపీ సీనియర్ నేత మాజీ ఎంపీటీసీ సభ్యుడు వెంకటేశ్వరరెడ్డి మృతి

**పామర్రు డిసెంబర్ 3 మేజర్ న్యూస్ :** తోట్లవల్లూరు మండలం దేవరపల్లి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎంపీటీసీ సభ్యుడు భీమవరపు వెంకటేశ్వర రెడ్డి మంగళవారం హఠాన్మరణం చెందారు. ఆయన మృతి పట్ల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు సంతాపం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వెంకట గురుమూర్తి తన సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు.

# టెక్నాలజీని ఉపయోగించి... గంటల్లో దొంగను పట్టుకున్న పోలీసులు



**నందిగామ, డిసెంబర్ 3, మేజర్ న్యూస్:** టెక్నాలజీ ఉపయోగించి వేలి ముద్రల ఆధారంగా 48 గంటల్లో నందిగామ పోలీసులు దొంగని పట్టుకున్నారు. ఈనెల 30వ తారీకు రుద్రవరం గ్రామంలో పట్టపగలే ఇంటి తాళం పగలగొట్టి బంగారం డబ్బు దొంగ దోచుకెళ్లారు.దొంగతనం జరిగిందని ఫిర్యాదు అందిన వెంటనే ఏసీపీ తిలక్ ఆదేశాల మేరకు సిఐవైవి ఎల్ నాయుడు స్పెషల్ టీం ఏర్పాటు చేసి 48 గంటల్లో దొంగను పట్టుకొని బంగారం నగదు స్వాధీనం చేసుకున్నారు.ఏసిపి ఏబీజీ తిలక్ మీడియాతో మాట్లాడుతూ ఈనెల 30వ తారీకు రుద్రవరం గ్రామంలో దొంగతనం జరిగిందని 30-11-24 వ తేదిన మధ్యహ్నం సుమారు 12.30 గంటల సమయంలో నందిగామ రుద్రవరం గ్రామానికి చెందిన పసుపులేటి లక్ష్మి నందిగామ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిందితను ఇంటిలో లేని సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటికి వేసిన తాళం పగుల కొట్టి ఇంటిలోకి ప్రవేశించి , ఇనుప బీరువా ను పగుల కొట్టి దానిలో లాకర్ లో ఉన్న కొంత డబ్బులను, బంగారపు వస్తువులను తీసుకోని వెళ్లాడు అని ఫిర్యాదు మేరకు సీఐ వైవి ఎల్ నాయుడు ఎస్సై అభిమన్యుతో స్పెషల్ టీం ఏర్పాటు చేసి 48 గంటల్లో దొంగను పట్టుకొని బంగారం నగదు స్వాధీనం చేసుకున్నారు.సాంకేతిక టెక్నాలజీ ఉపయోగించి వేలిముద్రల ఆధారంగా దొంగను పట్టుకున్నామని ఇతను గతంలో కూడా కొన్ని దొంగతనాలు చేశాడని ఏసిపి తెలిపారు దొంగతనం చేసిన వ్యక్తి చింతల గోపాల రావు, తండ్రి లేటు కృష్ణ, వయసు 30 సంవత్సరములు, కులము వడ్డెర, పోలంపల్లి గ్రామం, వత్సవాయి మండలం, ఎన్టీఆర్ జిల్లా. ప్రస్తుతం:- కోదాడ టౌన్, తెలంగాణా రాష్ట్రం నివసిస్తున్నాడు ముద్దాయి వద్ద నుండి ఒక బంగారపు నానుత్రాడు షుమారు 16 గ్రాములు ఒక చిన్న ఉంగరము షుమారు 2 గ్రాములు,38,500/- నగదును సీజ్ చేయడం చేసామని ఏసిపి తెలిపారు48 గంటల్లో దొంగ ను చాకచక్యంగా పట్టుకున్న సీఐ వైవిల్ నాయుడు ఎస్సై అభిమన్యు సిబ్బంది సంతోష్, జాలయ్య, గోపాల్ లను ఏసిపి అభినందించారు.

# కుక్కలు బాబోయ్ వీధి కుక్కలు..



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బందరుఎక్కడ చూడు రణరంగమే కుక్కల గోలతో సతమతం వీధిలో కాలు పెడితే భయం భయం ఎక్కడ పిక్క పీకు తోందో అన్న అనుమానం.బౌ బౌ శబ్దమే నేడు మనకు శాపం కర్ణ కఠోర అరుపులే మృత్యు కేళిలా కుక్కల గుంపు కంటపడితే గుండె దడ రక్షించుకునేందుకు ఎన్ని నామస్మరణతో..గ్రామ సింహాల హడావిడి అంతటా వీధిలో జనాలకు భయంకర స్వప్నంలా ఒకటే అరుపు చెవుల్లో హోరెత్తే యుద్ధరంగంలో గెలిచిన వీరుల్లా కుక్కల అరుపులు. కుక్కల ఐకమత్యం వీధి అంతా కనిపించే నడిచే వాడికి నరకంలా తోచే ప్రాణభయంతో పరుగులే పెట్టే తన్ను తాను రక్షించుకునే ప్రయత్నం చేస్తూనే... కుక్కల మీటింగులో జనాలు పరేషాన్ కాళ్ల బలాన్ని రెండింతలు చేస్తూ బ్రతుకు జీవుడా అనుకుంటూ పరుగులు బజార్లంతా అరుపుల గోలల దృశ్యం.నర మాంసం రుచి మరిగిన శునకాలు ఒక్కడు దొరికితే తాటతీస్తాయి విందు భోజనాన్ని ఆహ్వానం పలుకుతూ నలుగురిని పోగుచేసుకొని మాంసపు విందులు... నడిరోడ్డుపై పిల్లల్ని పంపాలంటే భయం ఏ దిక్కు నుంచి వస్తుందో అపాయం ఒంటరి బాలుడికి వంటి నిండా కాట్లు అదమరిస్తే పిల్లాడి ప్రాణాలకే తూట్లు.వీధి కుక్కల విశ్వాసం అనంతం నడిరోడ్డుపై దౌర్జన్యాలు చేస్తున్నాయి నోటితో బెదిరిస్తూ వెంటపడుతూ మనిషి ప్రాణాలను గుప్పెట్లో పెడుతున్నాయి.తస్మాత్ జాగ్రత్త మిత్రులారా జాగ్రత్తగా ఉండండి ఎల్లవేళలా పిల్లలను ఒంటరిగా పంపకండి ఊర్లన్నీ గ్రామ సింహాల ఏలుబడిలో ఉన్నాయి.

# అత్యంత వేగవంతమైన స్మార్ట్‌ఫోన్ ఐక్యూ 13 ఆవిష్కరణ



**విజయవాడ, డిసెంబర్ 3, మేజర్ న్యూస్:** భారతదేశపు అత్యంత వేగవంతమైన స్మార్ట్‌ఫోన్ ఐక్యూ 13 ఆవిష్కరించినట్లు ఐక్యూ ఇండియా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నిపున్ మరియా తెలిపారు. ఇది భారతదేశంలో క్వాల్కమ్ స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ చిప్‌సెట్‌తో కూడిన మొట్టమొదటి స్మార్ట్‌ఫోన్‌లలో ఒకటన్నారు. ఈ ఐక్యూ 13 12జీబీం256జీబీ రూ. 54,999 (ఎఫెక్టివ్ ప్రైస్ రూ. 51,999), 16జీబీం512జీబీ రూ. 59,999 ( ఎఫెక్టివ్ ప్రైస్ రూ. 56,999) ధరలలో కలదన్నారు. ఇది రెండు రంగులలో లభ్యమవుతుందని తెలిపారు. అవి లెజెండ్, నార్డో గ్రే రంగులలో కలవన్నారు. ప్రీ-బుకింగ్ కోసం డిసెంబర్ 5 మధ్యాహ్నం 12 గంటలకు అందుబాటులో ఉంటుందన్నారు. ఫస్ట్ సేల్ డిసెంబర్ 11, 2024 నుంచి మధ్యాహ్నం 12 గంటలకు వివో ప్రత్యేక స్టోర్లు, ఐక్యూ ఈ-స్టోర్, అమెజాన్. ఇన్‌లో ప్రారంభమవుతుందని తెలిపారు. దీని అత్యాధునిక సాంకేతికత, అసాధారణమైన పనితీరు, అధునాతన కెమెరా కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేస్తుందన్నారు. ఇది ప్రపంచంలోని మొట్టమొదటి క్యూ10 2కే 144హెర్ట్జ్ అల్ట్రా ఐకేర్ డిస్ప్లే, కాల్‌లు, మెసేజ్‌లు, గేమింగ్, మ్యూజిక్ కోసం రియల్ టైమ్ అలర్ట్‌లను అందించడానికి ఫ్లాష్ చేసే డైనమిక్ మాన్‌స్టర్ హాలోను కలిగి ఉందన్నారు. తాజా స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ చిప్‌సెట్ ద్వారా ఆధారి తమైనదన్నారు. ఈ శక్తివంతమైన చిప్‌సెట్ ఐక్యూ ప్రొప్రైటరీ సూపర్ కంప్యూటింగ్ చిప్ క్యూ2 ద్వారా పూర్తి చేయబడిందని తెలిపారు. ఇది 2కె సూపర్ రిజల్యూషన్, 144 ఎఫ్ఎఫ్ఎస్ గేమ్ ఫ్రేమ్ ఇంటర్‌పోలేషన్‌ను కలిపి, అసమానమైన వీక్షణ అనుభవాన్ని అందిస్తుందన్నారు. ఇది ఆకట్టుకునే కెమెరా సెటప్‌ను కూడా కలిగి ఉందన్నారు. 50ఎంపీ సోనీ ఐఎంఎక్స్ 921 వీసీఎస్ నిజమైన-రంగు కెమెరా, 50ఎంపీ సోనీ ఐఎంఎక్స్ 816 టెలిఫోటో కెమెరా, 50ఎంపీ అల్ట్రావైడ్ లెన్స్ కలదన్నారు. ఇది ప్రీమియం ఫోటోగ్రఫీ అనుభవాన్ని నిర్ధారించడానికి అదే అధునాతన వివో ఇమేజింగ్ అల్గారిథమ్‌ని ఉపయోగిస్తుందని తెలిపారు. ఈ పరికరం సరికొత్త ఆండ్రాయిడ్ 15 ఆధారంగా సరికొత్త ఫన్ టచ్ ఓఎస్ 15పై నడుస్తుందన్నారు. ఇది సున్నితమైన, మెరుగైన వినియోగదారు అనుభవాన్ని అందిస్తుందన్నారు. ఐక్యూ 13 అనేది ఐక్యూ నుంచి సుదీర్ఘమైన మద్దతును అందించే మొదటి పరికరం అన్నారు. ఈ సందర్భంగా అమెజాన్ ఇండియా వైర్‌లెస్, టెలివిజన్స్ డైరెక్టర్ రంజిత్ బాబు మాట్లాడుతూ అమెజాన్ లో సరికొత్త ఐక్యూ 13ని ప్రారంభించినందుకు సంతోషిస్తున్నామన్నారు. ఆకర్షణీయమైన ఎక్స్ఛేంజ్ ఆఫర్‌లతో పర్యావరణ వ్యవస్థ భాగస్వాముల ద్వారా షాపింగ్ అనుభవాన్ని మెరుగుపరుస్తూ, విభిన్న ఎంపిక స్మార్ట్‌ఫోన్‌లను అందించడానికి కట్టుబడి ఉన్నామన్నారు. నో-కాస్ట్ ఈఎంఐ, బ్యాంక్ డిస్కౌంట్లు కలవన్నారు.



## ద్విచక్ర వాహనదారులకు ట్రాఫిక్ అవగాహన సదస్సు

**నందిగామ, డిసెంబర్ 3, మేజర్ న్యూస్:** ఎన్టీఆర్ జిల్లా సిపి రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏడిసిపి ప్రసన్నకుమార్ , ఏసిపి తిలక్ ఆధ్వర్యంలో సిఐ సతీష్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఎస్సై నరేష్ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించటం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. నందిగామ పట్టణం గాంధీ సెంటర్లో ట్రాఫిక్ ఎస్సై నరేష్ అవగాహన సదస్సు నిర్వహించారు.ట్రాఫిక్ ఎస్సై నరేష్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ ధరించడం వల్ల ఏదైనా ప్రమాదం జరిగిన ప్రాణ హాని ఉండదని తీవ్ర గాయాల నుండి తప్పించుకోవచ్చని ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం వల్ల మన ప్రాణాలను కాపాడుకోవచ్చు అని ట్రాఫిక్ ఎస్సై అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# చుక్కల భూములకు పరిష్కారం కలిగించండి

## మంత్రి లోకేష్ కు విన్నవించిన బూరగడ్డ కిషన్ తేజ్

పెదన మేజర్ న్యూస్: చుక్కల భూముల నుంచి భూయజమానులకు విముక్తి కలిగించాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మాజీ శాసనసభ్యులు బూరగడ్డ వేదవ్యాసు కుమారుడు బూరగడ్డ కిషన్ తేజ్ మంత్రి లోకేష్ ను కోరారు. ఈ మేరకు భూ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను లోకేష్ దృష్టికి మంగళవారం తీసుకెళ్లారు. రాష్ట్ర రాజధాని అమరావతి లో అయన నివాసం లో కలిసి ఈ విషయమై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ భూములను 2015 సంవత్సరంలో రిజిస్ట్రేషన్ చట్టం నుంచి తొలగించారని లోకేష్ కు వివరించారు. ఈ భూములను 22 ఎ కింద నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల యజమానులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని లోకేష్ వద్ద పేర్కొన్నారు. ఫలితంగా రెవెన్యూ కార్యాలయాల్లోఅర్జీలు గుట్టలు గుట్టలుగా పేరుకొని పోయాయాని అన్నారు. పలుకుబడి కలిగిన వారు ఈ భూములను 22 ఏ నుంచి తొలగింప చేసి అనంతరం రిజిస్ట్రేషన్ చేసుకుని అధిక ధరలకు అమ్ముకుంటున్నారని చెప్పారు. సమస్య పరిష్కారం కోసం బాధితులు రెవెన్యూ కార్యాలయాలు చుట్టూ తిరిగినా తిరిగిన ఫలితం ఉండటం లేదన్నారు. ఈ సమస్యకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం కల్పించాలని అభ్యర్థించారు. దీనిపై మంత్రి లోకేష్ కూడా సానుకూలంగా స్పందించారు అని కిషన్ తేజ్ పాత్రికేయులకు చెప్పారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని లోకేష్ హామీ ఇచ్చారని పేర్కొన్నారు.





## పల్లోటి విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌లపై అవగాహన సదస్సు

**పెదన, మేజర్ న్యూస్ :** ప్రస్తుత సమాజములో విద్యార్థినీ-విద్యార్థులు ఎలాంటి మెళకువలతో మసలుకోవాలో విద్యా విధానంలో అవకతవకలు జరగకుండా విద్యార్థి యొక్క జీవిత భవిత్యాన్ని సరళంగా ఎటువంటి అవరోధాలు లేకుండా వెళ్లేందుకు, విద్యార్థినిలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ లపై పోలీసువారి అవగాహన సదస్సు కార్యక్రమంలో నిర్వహించడం జరిగిందని ఆ పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ జోజి రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఈ కార్యక్రమానికి పెడన పట్టణ యస్. ఐ 2 రాజేంద్ర ముఖ్య అతిథిగా విచ్చేసి బాలబాలికలకు చక్కని అవగాహన కల్పించారు. తదుపరి శక్తి టీమ్ ద్వారా గుడ్ టచ్ బ్యాడ్ , బ్యాడ్ టచ్ లపై బాలికలకు మనోధైర్యాన్ని కలిగించి, బాలురకు జాగ్రత్తలు తెలియజేసినారు. తదుపరి వైస్ ప్రిన్సిపల్, అడ్మినిస్ట్రేటర్ ఫాథర్ యాకోబు, పి రాజీవ్ డీన్ ప్రోద్భలంతో ప్రైమరీ డీన్ బాలాజీ ఉపాద్యాయిని-ఉపాధ్యాయులతో కలసి కార్యక్రమును ఘనముగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది, శక్తి టీం, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## దివ్యాంగుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి



నందిగామ, డిసెంబర్ 3, మేజర్ న్యూస్:అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవం పురస్కరించుకుని నందిగామ పట్టణంలో దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. స్థానిక నెహ్రూ నగర్‌లో ఉన్న దివ్యాంగుల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాట్లాడుతూ..మీరు వికలాంగులు కాదని, శరీరకంగా ఏదో ఒక లోపం ఉన్న గానీ, మీ మనసులు చాలా గొప్ప మనుసులని కొనియాడారు. ఈ పాఠశాలలో దివ్యాంగులను సంరక్షణ చేస్తున్న వారి దృకృథం కొనియాడదగింది అన్నారు. కూటమి అధికారంలోకి రావడంతో దివ్యాంగుల్లో జోష్ నెలకొందని, ఇప్పటివరకు నెలకు రూ.3వేలు మాత్రమే పెన్షన్ అందుకుంటుఅన్న వారికి రూ.6 వేలు అందటున్నాయన్నారు. ఎన్నికల హామీలో భాగంగా జూలైలో ఒక్కొక్క లబ్ధిదారుడికి పెండింగ్ బకాయితో కలిపి రూ.15వేలు పెన్షన్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అందజేసినట్లు తెలిపారు. పాఠశాలలోని చిన్నారులందరికీ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఏచూరి రాము, కాసర లక్ష్మీనారాయణ, కంసాని సత్యవతి, శాఖమూరి స్వర్ణలత, శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

## జి.కొండూరులో ఘనంగా దివ్యాంగుల దినోత్సవం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి కొండూరులోని మానవ విద్యా వనరుల కేంద్రంలో మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో బీవీ రామకృష్ణ నాయక్ మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరూ దివ్యాంగులను గౌరవించి వారికి చేయూతని ఇవ్వాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఎంతైనా ఉందన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వారి అభివృద్ధి కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. వీటిని వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రత్యేక దివ్యాంగులకు జి.కొండూరులోని మానవ వనరుల కేంద్రంలో పలు శిక్షణ తరగతులు నిర్వహించడంతోపాటు వారి ఆరోగ్యం మెరుగుపరుచుకోవడానికి ఫిజియోథెరపీ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. అనంతరం విశ్వ జ్యోతి మానవసేవే మాధవసేవ మదర్ తెరిసా ట్రస్ట్ చైర్మన్ లీల్లిమ్మ సందిపాము దివ్యాంగులకు ప్రత్యేకంగా వారికి అన్నదానం చేశారు. అలాగే దివ్యంగా విద్యార్థులకు జ్ఞాపకాలు పలు బహుమతులను కూడా లిల్లి మ్మ అందజేశారువీరిని ఎంపీడీవో బివి రామకృష్ణ నాయక్ అభినందించారుఈ కార్యక్రమంలో ఎంఈఓ పివి నరసింహారావు, పాఠశాల హెచ్ఎం శ్రీలత, ఐ సి ఇ ఆర్ టి ఉపాధ్యాయురాలు పి రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

## పినపాకలో వేగవంతంగా టీడీపీ సభ్యత్వ నమోదు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి.కొండూరు మండలం పినపాక గ్రామంలో శరవేగంగా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల సభ్యత్వ నమోదు/ పునరుద్ధరణ కార్యక్రమం, ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ కార్యక్రమాన్ని పినపాక గ్రామంలో మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ పిలుపు మేరకు గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేములకొండ వెంకటేశ్వరరావు , మాజీ సర్పంచ్ గరికపాటి స్వామిదాసు , తెదేపా గ్రామ ప్రధాన కార్యదర్శి కలేకూరి రవి కుమార్ , మాజీ పార్టీ అధ్యక్షులు గాలి శ్రీనివాసరావు , గుండమాల రవి కుమార్ , నక్కనబోయిన దుర్గా జగదీష్ ప్రతి ఇంటికి వెళ్ళి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల సభ్యత్వ నమోదు చేశారు, తెలుగుదేశం పార్టీ సభ్యత్వం వలన కలిగే ప్రయోజనాలు వివరించి, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేశారు.

## చల్లపల్లి సర్కిల్ కార్యాలయానికి కంప్యూటర్ వితరణ




**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లి సర్కిల్ కార్యాలయానికి పురిటిగడ్డ ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ స్వచ్ఛంధ సేవాసంస్థ డైరెక్ట ర్ డా. వేములపల్లి సురేష్ రూ.40వేల విలువైన కంప్యూటర్ను వితరణ గా అందచేశారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి సీఐ కె.ఈశ్వరరావు, ఉపస ర్పంచ్ ముమ్మనేని నాని, ఐడబ్ల్యు రామ్మోహనరావు ఉన్నారు. ఐవీఎం ఆధ్వ ర్యంలో నిరుపేదలకు ఆపన్నహస్తాన్ని అందిస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డైరెక్టర్ వేములపల్లి సురేష్ ప్రభుత్వ కార్యాలయాలకు సైతం తనవంతుగా సహకారాన్ని అందించటం అభినందనీయమని సీఐ ఈశ్వరరావు తెలిపారు.



## భవిత కేంద్రంలో దివ్యాంగుల దినోత్సవం

**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని స్థానిక శ్రీకాకుళం భవిత కేంద్రం లో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఎంఈఓ 2 ఎండి మోమిన్ పాల్గొని ప్రసంగిస్తూ ప్రస్తుత సమాజంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు విద్య, ఉపాధిలో చక్కటి అవకాశాలు ఉన్నాయన్నారు. ఎంపీటీసీ తాడికొండ చిన్నా (వెంకటేశ్వర రావు) మాట్లాడుతూ దివ్యంగులకు విద్య చాలా అవసరన్నారు. ప్రెసిడెంట్ ముమ్మనేని రావిప్రసాద్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను చదివించడం ద్వారా వారి భవిష్యత్తు కు బంగారు బాట వేసినట్లే నని అన్నారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ప్రభుత్వం వారు సమగ్ర శిక్ష ద్వారా అనేక సదుపాయాలు, పథకాలు కల్పిస్తున్నారని, విద్యార్థులు, తల్లిదండ్రులు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులను భవిత కేంద్రాలకు పంపుట ద్వారా వారిలో భౌతిక, మానసిక వికాసం అభివృద్ధి అవుతుందన్నారు. వివిధ ఆటల పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస రావు ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,.నాగబాబు , ఉపాధ్యాయులు స్కూల్ అసిస్టెంట్ కోటేశ్వర రావు ఐ ఈఆర్పిలు లు జి. శ్రీకాంత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

27

స్వాతంత్రం కోసం పోరాడిన యోధుడు గొట్టిపాటి

– ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



ఘంటసాల, మేజర్ న్యూస్: ఘంటసాల కేడీసీసీ బ్యాంక్ ఆవరణలో రైతు పెద్ద, కళా ప్రపూర్ణ, పద్మభూషణ్ అవార్డు గ్రహీత, ఏపీ శాసనమండలి మాజీ చైర్మన్ ప్రముఖ స్వాతంత్ర సమర యోధులు దివంగత గొట్టిపాటి బ్రహ్మయ్య జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. బ్రహ్మయ్య విగ్రహానికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, టిడిపి నాయకులు బండి పరాత్పరరావు, పరిసె చలపతి, మిక్కిలినేని మధు, తుమ్మల నందేశ్వరరావు, దోనేపూడి బుజ్జి, రిటైర్డ్ ఉపాధ్యాయులు వేమూరి విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

28

1262 రకం కొనుగోలు వేగవంతం చేయాలి

– ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



ఘంటసాల, మేజర్ న్యూస్: ధాన్యం కొనుగోళ్ళ వేగవంతం చేయాలని స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ ఆదేశించారు. మంగళవారం ఘంటసాల తహసీల్దార్ కార్యాలయంలో ధాన్యం కొనుగోళ్ళపై సమీక్ష సమావేశం నిర్వహించారు. రైతులు, అధికారులతో చర్చించి సమస్యలు ఉన్నత అధికారులకు ఫోన్ ద్వారా వివరించారు. ఎంటీయూ 1262 రకం కొనుగోలు వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, తహసీల్దార్ బీ విజయ ప్రసాద్, ఎంపీడీఓ డీ.సుబ్బారావు, ఈ.ఓ.ఆర్.డీ కే వెంకటేశ్వరరావు, ఏవో కే

# నేడు డీవీఆర్ హాస్పిటల్ చైర్మన్‌గా వేపూరి నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం







**నందిగామ, డిసెంబరు 3, మేజర్ న్యూస్ :** పట్టణానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకులు ఏపూరి నాగేశ్వరరావు బుధవారం దేవినేని వెంకటరమణ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో ప్రభుత్వ విప్ , నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశాల మేరకు నూతన హాస్పటల్ అభివృద్ధి సొసైటీ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నారు. టీడీపీ సీనియర్ నాయకులు వేపూరి నాగేశ్వరరావు అభివృద్ధి కమిటీ చైర్మన్ గా , యరగొర్ల మౌనిక, పసుపులేటి వర కుమార్, ఎం ఏ అలిమ్ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. వేపూరి నాగేశ్వరరావు 1983 వరకు కమ్యూనిస్టు భావజాలంతో విద్యార్థి ఉద్యమాలలో పాల్గొంటున్న సమయంలో ఆనాడు ఖమ్మం ఎన్నికల ప్రచారని వచ్చిన ఎన్టీ రామారావు పిలుపు మేరకు విద్యార్థి దశలో వేపూరి నాగేశ్వరరావు తెలుగుదేశం చేరి అప్పటి నుంచి ఇప్పటివరకు ఎన్నో మార్పులు చెందిన కూడా తెలుగుదేశం జెండా నే బుజనా వేసుకుని పార్టీ అభివృద్ధి కృషి చేస్తున్నారు.అనాటి ఉభయ రాష్ట్రాల తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ఎన్నో కేసులలో ఆనాటి ప్రభుత్వం పెట్టి జైల్లో పెట్టింది నుంచి తెలుగుదేశం కార్యకర్తగా క్రియాశీలంగా పనిచేశారు. కొత్తగూడెం నియోజక వర్గం పాల వంచపట్టణ తెలుగుయువత అధ్యక్షుడుగా4 ఇయర్స్, ప్రచార కార్యదర్శిగా అధికార ప్రతినిధిగా పనిచేశారు. 2005 పరిటాల రవి హత్య అనంతరం నా మీద 11 కేసులు పెట్టి నాకున్న చిన్నపాటి ఉద్యోగం నుంచి తీసివేసి నారు అయినాకూడా నేను పార్టీ ఫుల్ టైం వర్కర్ గా పని చేసిన 2013 నుంచి నందిగామ వచ్చి 2014లో నందిగామ పట్టణ ప్రచారకార్యదర్శిగా పనిచేశారు. 2019లో అధికారం కోల్పోయిన తరువాత కూడా అమరావతి ఉద్యమంలో పాల్గొని అమరావతి జేఏసీనీ పెట్టి ఉద్యమం నడిపించారు. ఆ నాడు బాపట్ల ఎంపీ నందిగం సురేష్ నాగేశ్వరావు, టీడీపీ నాయకులపై సెక్షన్ 3 ఎస్టి ఎస్సి అట్రాసిటీ కేసు పెట్టి 15 రోజులు జైల్లో జీవితం గడిపారు. నందిగామ సబ్ జైల్‌లో ఉన్న టీడీపీ నాయకులను లోకేష్ బాబు పరామర్శించారు. విశాఖలో చంద్రబాబును ఇబ్బంది పెట్టినపుడు రాస్తారోకో చేస్తే కేస్ పెట్టారు. ఎమ్మెల్యే సౌమ్యని అరెస్ట్ చేసినపుడు అడ్డుకొంటే కేస్ పెట్టారు. వైసిపి ప్రభుత్వం ఎన్ని విధాలుగా భయపెట్టి వేధించి కేసులు పెట్టినా ధైర్యంగా వెదుర్కొని గత మున్సిపల్ ఎన్నికలలో నాగేశ్వరరావు సతీమణి ఉషారాణి ని కౌన్సిలర్ గా నిలబెట్టి ఆమె విజయానికి కృషిచేశారు.. వైసిపి నాయకులు ఎన్ని రకాలుగా బెదిరించినా నాగేశ్వరరావు లొంగ లేదు. ఇప్పుడు ప్రస్తుతం నందిగామ పట్టణ అధికార ప్రతినిధిగా, 13 వ వార్డు ఇంచార్జిగా ఏపూరి నాగేశ్వరావు పనిచేస్తున్నారు.

**మేజర్ న్యూస్ ప్రత్యేక ఇంటర్వ్యూలో** నాగేశ్వరావు మాట్లాడుతూ దేవినేని వెంకటరమణ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ గా అవకాశం ఇచ్చినందుకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కి , తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ ధన్యవాదములు తెలిపారు. దేవినేని వెంకటరమణ ఏరియా ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి, రోగులకు అత్యున్నత స్థాయిలో మెరుగైన వైద్యసేవలు అందించడానికి అభివృద్ధి కమిటీ అంకిత భావంతో పనిచేస్తాము అన్నారు.ఆసుపత్రిని వంద పడకలు ఆసుపత్రిగా మార్పు చేసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సౌమ్య హయాంలో నూతన భవనాన్ని నిర్మాణానికి కృషి చేస్తున్నారు.రోగులకు, వైద్యులకు మధ్య అనుసంధానంగా కమిటీ సభ్యులు కృషి చేస్తాము, ప్రభుత్వ ఆసుపత్రికి రోగులు నిస్సంకోచంగా వచ్చే పరిస్థితిని ఆసుపత్రిలో కల్పిస్తాము.వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి వర్యులు సత్యకుమార్ యాదవ్ దృష్టికి ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలను ఎమ్మెల్యే సౌమ్య సహకారంతో తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఎంపీ కేసినేని శివనాద్ చిన్ని ,ప్రభుత్వ విప్, శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ఆదేశాల మేరకు రోగులకు అత్యంత నాణ్యమైన వైద్యసేవలు అందిస్తాము. జిల్లాలో అత్యుత్తమ ఆసుపత్రిగా నందిగామ గవర్నమెంట్ హాస్పిటల్‌కి మంచి పేరు తీసుకురావాలని తన వంతు ప్రయత్నం చేస్తానని ఏపూరి నాగేశ్వరరావు తెలిపారు.

నేడు దేవినేని వెంకటరమణ అభివృద్ధి కమిటీ సొసైటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయనున్న వేపూరి నాగేశ్వరరావుకు, కమిటీ సభ్యులకు సీనియర్ టీడీపీ నాయకులు చిరుమామిళ్ల సుబ్బారావు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి ఎనలేని సేవలు చేశారని, ప్రజాసేవలో కూడా ఎల్లప్పుడు నాగేశ్వర రావు ముందు ఉంటారని అన్నారు.ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సారథ్యంలో డివిఆర్ హాస్పిటల్ వంద పడకల ఆసు పత్రి నిర్మాణం, నందిగామ పరిసర ప్రాంత ప్రజలకు అన్ని విభాగాలలో రోగులకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మెరుగైన సేవలను అందిస్తూ, ప్రైవేట్ హాస్పటల్ లకు దీటుగా పనిచేస్తూ, స్వర్గీయ దేవినేని వెంకట రమణ పేరును సార్థకం చేయాలని సుబ్బారావు తెలిపారు.



**చిరుమామిళ్ల సుబ్బారావు,**
**సీనియర్ టీడీపీ నాయకులు**










